నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
ఆదివారం 31 డిసెంబర్ 2023 : పేజీలు 10

## ప్రజా వినియోగిత సేవలపై వచ్చిన కేసులను క్లియర్ చేయాలి






**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలి.పర్మినెంట్ లోక్ అదాలత్ తీర్పు సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానం. ఒక్క రూపాయి ఖర్చులేని సత్వర న్యాయ పరిష్కారం కోసం "పర్మనెంట్ లోక్ అదాలత్" చైర్మన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. శ్రీదేవి, పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ఎస్. ప్రసాద్ అధ్యక్షతన పర్మనెంట్ లోక్ ఆధాలత్ న్యాయ సేవలపై వివిధశాఖల జిల్లా అధికారులకు అవగాహ ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలని చైర్మన్ డిస్ట్రిక్ట్ లీగల్

మిగతా 2లో

# కొత్త సంవత్సరంలో సంక్షేమ పథకాల జాతర

**-జిల్లా వ్యాప్తంగా జనవరి, ఫిబ్రవరిలలో చేపట్టనున్న వై.యస్.ఆర్ పెన్షన్ కానుక, ఆసరా, చేయూత కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించండి**

**-జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** రాబోయే నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల జాతర చేయనుంది. జనవరి, ఫిబ్రవరి మాసాలలో అమలు చేయనున్న సంక్షేమ పథకాలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ నుంచి "2024 జనవరి ఒకటో తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం లో నిర్వహించనున్న వైయస్సార్ పెన్షన్ కానుక క్రింద కొత్తగా పెంచిన పెన్షన్ల పంపిణీ, జనవరి 17 నుంచి వైయస్సార్ ఆసరా రుణమాఫీ నాలుగో విడత పంపిణీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు ఫిబ్రవరి 5న వైయస్సార్ చేయూత కింద లబ్ధి పంపిణీ, అలాగే జనవరి 19న విజయవాడలో ముఖ్యమంత్రిచే డాక్టర్‌బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ" తదితర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడానికి తీసుకోవాల్సిన చర్యలు, చేయవలసిన ముందస్తు ఏర్పాట్లపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్పెషల్ అధికారులు, డిఆర్డిఏ ఏపీఎం లతో కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం

మిగతా 2లో

# సైబర్ నేరాల్లో 14 శాతం తగ్గుదల



**-రోడ్డు ప్రమాదాల్లో 30 శాతం తగ్గుదల**

**-మహిళలపై నేరాలలో 6 శాతం తగ్గుదల**

**-2023 క్రైమ్ రౌండ్ అప్ కార్యక్రమంలో ఎస్.పి సిద్దార్థ్ కౌశల్**

**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప వై.ఎస్.ఆర్ జిల్లాలో పోలీస్ శాఖ సమర్ధవంతంగా పనిచేయడం వల్లే 2023 లో నేరాలు గణనీయంగా తగ్గాయని, పోలీసులు సమష్టిగా పనిచేయడం వలనే సాధ్యమైందని ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు. పోలీసింగ్ లో వినూత్నమైన మార్పులు తీసుకురావడంతోనే ఇది సాధ్యమైనదని, మరింత ద్విగుణీకృత ఉత్సాహంతో 2024లో మరింత మెరుగైన పోలీసింగ్‌తో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తాం. గత సంవత్సరంతో పోల్చుకుంటే 2023లో అన్నిరకాలైననేరాలు నియంత్రణలో గణనీయమైన మార్పు కనిపించింది. గతంలో నమోదైన కేసులతో పోల్చుకుంటే ఎక్కువ స్ధాయిలో నేరాలను నియంత్రించడంలో పోలీసులు సఫలీకృతం అయ్యారు.

**నేర గణాంకాలు..**

**గణనీయంగా నేరాలు తగ్గుదల:**విజిబుల్ పోలీసింగ్, అసాంఘిక శక్తులపైనా నిఘా, అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, పి.డి యాక్ట్ ప్రయోగం, నాటుసారా, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపడం, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించడం, గంజాయి పైన కట్టడి వాళ్ళనేరాలు తగ్గుముఖం పట్టాయని జిల్లా ఎస్.పి తెలియచేశారు.

**శరీర ఘాత నేరాలలో 29 శాతం తగ్గుదల :** శరీర ఘాత నేరాలలో (బాడిలి అఫెన్సెస్) లో గణనీయమైన తగ్గుదల నమోదయింది. గత ఏడాది 951 కేసులు నమోదు కాగా 2023 లో 681 కేసులు నమోదయ్యి 29 శాతం తగ్గుదల నమోదయింది.

**ప్రాపర్టీ నేరాల కేసుల్లో 26 శాతం తగ్గుదల:** 2022 సం.లో మొత్తం 407 ప్రాపర్టీ నేరాల కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 303 కేసులు నమోదై 26 శాతం తగ్గుదల

మిగతా 2లో

## ఇచ్చిన మాట ప్రకారం సీఎం మద్యపానాన్ని నిషేధించాలి

వివరాలు 2లో





వివరాలు 3లో

## వైయస్ కుటుంబం ఫ్యాక్షనిజాన్ని ఎప్పుడు ప్రోత్సహించదు

## డిసిసి కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణుల నిరసన

వివరాలు 4లో



## అక్రమ మద్యం స్వాధీనం ఇద్దరు అరెస్ట్..



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తున్న ఇద్దరు కడప జిల్లా వాసులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఈబి సీఐ మల్లిక తెలిపారు. సీఐ కథనం మేరకు.. కడప జిల్లా, చక్రాయపేట మండలం భగినెనాయక్ తండాకు చెందిన ఈ.శ్రీను నాయక్(34), ఈ.తిరుపాల్ నాయక్(51) పల్సర్ బైక్ లో కర్ణాటకకు చెందిన 80 టెట్రాప్యాకెట్లు బైకులో తెస్తుండగా పీటీఎం జింకలమిట్ట వద్ద శనివారం వేకువజామున పట్టుకుని అరెస్టు చేశామని తెలిపారు. కర్ణాటక మద్యం తరలిస్తే ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదన్నారు.

## ప్రాణం తీసిన ఈత సరదా ..

### -హంద్రీ నీవా కాలవలో మునిగి విద్యార్థి మృతి..



**మదనపల్లె మేజర్ న్యూస్ :**ఈత సరదా ఓ విద్యార్థి నిండు ప్రాణాలను బలితీసుకుంది. మదనపల్లిలో తీవ్ర విషాదం నింపిన ఘటనకు సంబంధించి, తాలూకా సీఐ ఎన్ శేఖర్ కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. మదనపల్లె పట్టణం, బసినికొండ డిఎస్పీ బంగ్లా, రామాలయం వీధికి చెందిన కూలీపనులతో జీవనం సాగించే చల్ల చంద్ర కొడుకు సి అక్షయ్ (17) స్థానికంగా ఉన్నావు ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ఈ క్రమంలో విద్యార్థి శనివారం కళాశాలలో పరీక్షలు రాసి మధ్యాహ్నం ఇంటికి వస్తూ మార్గమధ్యంలోనికొండ వడ్డేపల్లి వద్ద ఉన్న హంద్రీనీవా కాలువలో ఈత ఆడేందుకు తన స్నేహితులతో కలసి వెళ్లాడు. హంద్రీ నీవా కాలువలో ఈత ఆడుతూ ఊపిరి ఆడక నీట మునిగి మృతి చెందాడు. అక్కడే ఉన్న స్నేహితుడు గాలించి వెలికి తీసి తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన సీఐ శేఖర్ మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్ట్మార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చేతికి అంది వచ్చిన కొడుకు మృత్యువాత పడడంతో మృతుని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించడం సూపరుల హృదయాలను తీవ్రంగా కలిసి వేసింది. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు.

## గంగనపల్లి నుండి వరికుంట్ల చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ భూమి పూజకుసర్వం సిద్ధం



**కాశినాయన మేజర్ న్యూస్:** కాశి నాయన మండలం గంగనపల్లి తెలుగు గంగా కాలువ దగ్గర వరికుంట్ల చెరువు కు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందించాలని వైయస్సార్ ప్రభుత్వము గతంలో ఖచ్చితంగా ప్రాజెక్టు తెస్తామని వాగ్దానం ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట నిలబెట్టుకుని నిర్వహిస్తుందిఈ లిఫ్ట్ ఇరిగేషన్ వల్ల గంగనపల్లి, గొంటువారిపల్లి, బాలాయ పల్లి, వరికుంట్ల, ఒంటి గ్రామాల సముదాయంలో ఉన్నటువంటి ఎన్నో ఎకరాల భూములన్నీ కూడా నీరు లేకుండా సాగులే చేయగడానికి వీలు లేకుండా ఉన్నాయి కాబట్టి ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కొన్ని వందల ఎకరాలు పంట భూమిగా పచ్చటి పైర్లతో ఆహ్లాదకరంగా ఉంటాయని రాగద్వేషాలకు అతీతంగా పార్టీ అపార్టీలకు అతీతంగా పాక్షపాతం లేకుండా అన్ని జాతులకు , కులలకు, మతలకు వారికి సమానంగా న్యాయం చేకూర్చే విధంగా పరిపాలించటం మా పార్టీఅభిమాని ఈ లిఫ్ట్ ఇరిగేషన్ వల్ల వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు, అన్ని గ్రామాల ప్రజలందరూ కూడా అభివృద్ధి చెంది, సుఖప్రదంగా జీవించాలని బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ కల్లూరి. రమణారెడ్డి , పేర్కొన్నారు కాశీనాయన మండలం కన్వీనర్ గుండం. హనుమంతు రెడ్డి , వైస్సార్సీపీ నాయకులు నాగారెడ్డి. రామసుబ్బారెడ్డి ,గంగనపల్లి జీ. రమణారెడ్డి మరియు బసిరెడ్డి రామిరెడ్డి, గొంటువారిపల్లి గ్రామ సర్పంచ్ పిచ్చిరెడ్డిమొదలగు వైస్సార్సీపీ నాయకులు. పరిసరాల గ్రామ ప్రాంత ప్రజలు సమావేశమై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఇరువర్గాల ఘర్షణలో పలువురికి గాయాలు

**కలసపాడు మేజర్ న్యూస్ :**మండలంలోని ఎగువ తంబళ్లపల్లె గ్రామపంచాయతీ లోని సింగరాయపల్లె దళితవాడకు చెందిన తలారి చిన్నప్ప వర్గం మరియు ఓసూరి శౌరి కి సంభందించినవారు ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో గాయాలపాలైన ఇరువర్గాల క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పోరుమామిళ్ల ప్రభుత్వ వైద్యశాలకు చేర్చారు ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసినా అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు రేఫర్ చేసి నందున వారిని కడప రిమ్స్ కు తరలించడం జరిగిందనీ తెలిపారు. ఇరువురు పైన కేసు నమోదు చేసిన కలసపాడు ఎస్ఐ నాగమురళి.





## వైయస్ కుటుంబం ఫ్యాక్షనిజాన్ని ఎప్పుడు ప్రోత్సహించదు

### -గన్ మెన్‌ను తొలగించడంపై బీటెక్ రవి వ్యాఖ్యలు అర్థరహితం



**పులివెందుల మేజర్ న్యూస్:**వైయస్ కుటుంబం ఫ్యాక్షనిజాన్ని ఎన్నడూ ప్రోత్సహించదని, ప్రజా సంక్షేమం కోసం ప్రజల అభివృద్ధి ధ్యేయంగా అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, కడపలో బీటెక్ రవి గన్ మెన్ తొలగింపు పై బీటెక్ రవి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని వైఎస్ఆర్సిపి నాయకులు, పులివెందుల పురపాలక చైర్మన్ వల్లెపు వరప్రసాద్, ఏపీ పౌరసరఫల శాఖ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, రసూల్, జేఏసీ నాయకులు చంద్రమౌళి, కౌన్సిలర్ కిషోర్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైయస్ కుటుంబం ఇప్పుడే గాని ఫ్యాక్షన్ ప్రోత్సహించలేదని, అలా ప్రోత్సహించి ఉంటే ఎప్పుడో జరిగే పనులన్నీ జరిగిపోయేటని, ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా మా నాయకుడు ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని, పులివెందులలో బీటెక్ రవి సింగల్ గా తిరిగినా కూడా అతని జోలికి వెళ్లే వారే లేరని ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు అతనికి గన్ మెన్ కేటాయించడం జరిగిందని, ఇప్పుడు ఆయన మాజీ ఎమ్మెల్సీ కాబట్టి గన్ మెన్ తొలగించ ఉండవచ్చని అంతేగాని దీనికి సంబంధించి అంతముందించేందుకు తొలగించారని ఆయన మాట్లాడడం సరికాదన్నారు, వైయస్ రాజారెడ్డి చనిపోయినప్పుడు కూడా ఆ తర్వాత 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యారని అప్పుడు ప్రతిఘటించి ఏమైనా చేయి ఉండొచ్చునని కానీ హత్య రాజకీయాలు అవసరం లేదని ఉద్దేశంతో ఇటువంటి చర్యలకు పాల్పడకుండా ఫ్యాక్షనిజం లేకుండా చేశారన్నారు. పరిటాల రవీంద్ర కుమారుడు శ్రీరామ్ కు గన్ మెన్ ఈ ప్రభుత్వం కేటాయించలేదా అని ప్రశ్నించారు. వైయస్సార్ 2004లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 95% ప్రాజెక్టులను పూర్తి చేశారని, ఐదు శాతం పనులు మీరు చేసేందుకు మీ ప్రభుత్వానికి మూడు సంవత్సరాలు పట్టిందని విమర్శించారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత వైయస్ కుటుంబందేనన్నారు. మేము ఎన్నోసార్లు ఈ ప్రాంత అభివృద్ధి సంబంధించి చర్చకు సిద్ధమేనని పలుసార్లు పత్రికా పరంగా కూడా తెదేపా నాయకులకు చెప్పడం జరిగింది, అభివృద్ధి సంక్షేమం గురించి మాట్లాడేందుకు ముందుకు రామంటే రారు కానీ ఏదో మైండ్ గేమ్ ఆడాలని ఉద్దేశంతో మీరు చేసే వ్యాఖ్యలు ప్రజలు నమ్మబోరన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ,వైఎస్ అవినాష్ రెడ్డి లు ప్రజల కోసం నిరంతరం పాటుపడే వ్యక్తులని, సీఎం అయినప్పటి నుంచి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఎంత మంచి చేస్తే అంత మంచి చేయాలని ఉద్దేశంతోనే పనిచేస్తున్నారని, అన్ని ప్రాంతాలను అభివృద్ధి బాటలో నడిపే విధంగా ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయలేదు

**కమలాపురం మేజర్ న్యూస్:**పాదయాత్ర సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను జగన్ మోహన్ రెడ్డి నెరవేర్చలేదని టిడిపి మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ భాషా, రైతు నాయకులు చాపాటి ప్రభాకర్ రెడ్డి లు ఆరోపించారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రాలేదన్నారు. అలాగే మహిళలతో మద్యపానం నిషేధం చేస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. రైతులకు రైతు భరోసా కింద రూ 12,500 వేలు ఇస్తానని చెప్పి 7500 కే సరి పెట్టారన్నారు. పంటల బీమాలో కూడా రైతులకు అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పలోకి నెట్టి పోలవరం పూర్తి చేస్తానని చెప్పి రివర్స్ టెండరింగ్ అంటూ పోలవరాన్ని ముఖ్యమంత్రి ముంచి వేశారన్నారు, ఇలా చెప్పుకుంటూ పోతే చెప్పిన హామీలన్నీ చాలా ఉన్నాయన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి రాఘవరెడ్డి, కౌన్సిలర్ అజమతుల్లా, సుబ్బారెడ్డి, కుల్లాయప్ప, ఐటిడిపి అబ్దుల్ నబీ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరుపుకోవాలి

**పులివెందుల మేజర్ న్యూస్:** కడప జిల్లా ఎస్పీ శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలో మరియు పులివెందుల మండలంలోని గ్రామాలందు ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్స హాలతో జరుపుకోవాలని, శాంతి భద్రతలకు ఎటువంటి భంగం వాటిల్లకుండా ఎవరి ఇంట్లో వారు చేసుకోవాలని తెలియజేస్తున్నాము.నూతనసంవత్సర వేడుకలను పురస్కరించుకొని **ప్రజలందరూ పాటించవలసిన నిబంధనలు:** ఎటువంటి డిజెలకు అనుమతి లేదు.బనాసంచా కాల్చడం గాని, ఇతురులకు ఇబ్బంది పెట్టడం చేయరాదు. ఈ నెల 30 మరియు 31రోజు రాత్రి మమ్మురంగా వాహనాల తనిఖీలు ఉంటుంది. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడము గాని, మోటార్ సైకిల్స్ పై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడము చేయరాదు. నేషనల్ హైవే పై/ ఇతర రోడ్లపై బైకు రేస్ లు పూర్తిగా నిషేదము. వాటిపై నిఘా ఉంటుంది. అలా చేసిన వారిపై కేసులు నమోదు చేయడము జరుగును.అంతేకాకుండా తగినంత మంది పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ను ఏర్పాటు చేయడం జరిగినది. నూతన సంవత్సరం సందర్భంగా వీధులలో, లేదా రోడ్లపై ఎటువంటి కేక్ కటింగ్ కార్యక్రమాలకు అనుమతి లేదు. కేక్ కటింగ్ చేయాలనుకునే వారు తమ తమ ఇళ్లలోనే వారి కుటుంబ సభ్యులతో నూతన సంవత్సరం వేడుకలు చేసుకునే ప్రయత్నము చేయాలి.ప్రభుత్వము వారు నిర్దేశించిన సమయము వరకు మాత్రమే బార్స్, హెూటల్స్, రెస్టారెంట్ ల వారికి అనుమతి ఉంటుంది తప్ప ఎవరికీ ఎటువంటి ప్రత్యేక అనుమతులు ఉండవు. దాని మేరకు అందరు నడుచుకోవలసి ఉంటుంది. 31 వ తేదీ రాత్రి యువత తాగిన మైకంలో అత్యుత్సాహము ప్రదర్శించకుండా వేడుకను ప్రశాంతంగా జరుపుకోవాలి. రాత్రి 12.30 తరువాత ఎవరికీ వేడుకలకు ఎలాంటి అనుమతి లేదు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ లు తీసి అధిక శబ్దాలతో రోడ్లపై నడిపే వారిపై కఠినంగా వ్యవహరించబడును. కాలనీలలోని వీధి దీపాలను ధ్వంసం చేయడము గాని ప్రభుత్వ సంస్థల ఆస్తులకు నష్టం కలిగించడం గాని చేస్తే కఠిన చర్య తీసుకోబడును.

## కూచిపూడి నృత్యంలో గిన్నీస్ రికార్డ్ సాధించిన హేమాశ్రీ

### -అభినందించిన టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి మేజర్ న్యూస్:** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో గచ్చిబౌలి స్టేడియం నందు భారత్ ఆర్ట్స్ అకాడమి, యూనియన్ బ్యాంక్ వారి అధ్వర్యంలో కళకార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు నిర్వహించిన కూచిపూడి కళా వైభవం మహాబృంద నాట్యం నృత్య పోటీలలో పాల్గొని గిన్నీస్ వరల్డ్ రికార్డ్ రిజిస్టర్ అయిన అన్నమయ్య జిల్లా తరుపున రాయచోటి నుండి మణి డిజే డాన్స్ అకాడమీ తరుపున పాల్గొన్న హేమాశ్రీ పేరు రిజిస్టర్ ఐన సందర్భంగా శనివారం టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అవార్డు పొందిన హేమాశ్రీ, ని ఆశీర్వదించి అభినందిస్తూ రాబోయే రోజులలో ఇంకా అనేక నేషనల్,ఇంటర్ నేషనల్ నృత్య పోటీలలో పాల్గొని అన్నమయ్య జిల్లా కు రాయచోటి కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకుంటూ ఈ సందర్భంగా ప్రసాద్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమం లో డాన్స్ మాస్టర్ మణి,శివాజీ,లాయర్ సతీష్ కుమార్ రెడ్డి, బడిశెట్టి రవి, మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన రసూల్‌కు ఘనస్వాగతం

**-పులివెందుల నూరు బాష సంఘీయులు**



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూల్‌ను పులివెందుల తాలూకా అధ్యక్షుడు ఫక్రుద్దీన్ మరియు సంఘీయుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి శాలవాలతో సత్కరించారు ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి నూర్ భాషా సంఘం కృతజ్ఞతలు తెలిపారు అలాగే పట్టణంలోని పులివెందుల మున్సిపాలిటీ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి వైయస్ మధుసూదన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ హాల్ గంగాధర్ రెడ్డి ని సత్కరించారు అలాగే వైయస్సార్ ఘాటు వద్ద వైయస్ అరకు నివాళులర్పించారుకార్యక్రమంలో పులివెందుల తాలూకా నూర్ భాషా ప్రధాన కార్యదర్శి చింతకుంట బాబు ట్రెజరీ గంగులు టైలర్ సంఘం అధ్యక్షుడు బాదుల్లా సంపత్ ఇమామ్ భాష మా పీరాకౌన్సిలర్ కిషోర్ చంద్రమౌళి మరియు నూర్ భాషా సంఘీయులు ఇతరులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణుల నిరసన

**రాయచోటి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్లు లీలా శ్రీనివాస్, సోమశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,లు డిసిసి అధ్యక్షుడు అల్లాబకష్ వైఖరి పై వారు కొంతమంది పార్టీ శ్రేణులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో పనిచేస్తున్న సీనియర్ నాయకులను మరిచి కొత్తవారికి పదవులు కట్టబట్టి ప్రోత్సహిస్తున్నారని, మా నియోజకవర్గాల్లో మేము సిఫార్సు చేసిన నాయకులకు, కార్యకర్తలకు పార్టీ క్యాడర్లు వేయడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కన్వీనర్ లుఅయిన మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నియోజకవర్గాలలో పర్యటిస్తూ సభలు, సమావేశాలు నిర్మిస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సింగం రామకృష్ణారెడ్డి, పృథ్వి, శంకర్శ్రీ,దేవి, సైదా తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవకు నీరాజనం

**శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డికి సన్మానం..**



**వల్లూరు మేజర్ న్యూస్:**శ్రీ వెంకటలక్ష్మి చార్టబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఆ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డికి అరుదైన జాతీయ పురస్కారం అందించారు, కర్ణాటక రాష్ట్రం రాయదుర్గంలో ఉన్న వి ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు అందించిన వారికి పురస్కారాలు అందించారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, వైస్సార్ కడప జిల్లా, వల్లూరు మండలం బీచ్ వారి పల్లి కి చెందిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ కూన ఈశ్వర్ రెడ్డిని కూడా పురస్కారం అందించి ఘనంగా సన్మానం చేశారు. ఇలాంటి పురస్కారాలు మరెన్నో అందుకోవాలని పలువురు అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాకు పురస్కారం అందడం చాలా సంతోషకరంగా భావిస్తున్నాను, నాకు సేవ చేసేందుకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందన్నారు.

# పశు గ్రాసంతో.. మెరుగైన ఉపాధి

**-జిల్లాలో 47 మంది రైతులకు చెందిన 50.45 ఎకరాల్లో గడ్డి పెంపకం**

**-ఉపాధి హామీ పథకంలో లాభాలు పొందుతున్న మహిళా రైతు**

**-పశుగ్రాసం సాగుబడికి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది**

**- జిల్లా కలెక్టరు..**



**కడప బ్యూరో మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న "పశుగ్రాసం పెంపకం" కష్టాల కడలిలో కూరుకు పోతున్న రైతులకు.. కొండంత అండనిస్తోంది. సన్న చిన్న కారు రైతులల్లో ఆత్మ స్థైర్యం పెంపొందిస్తూ.. వ్యవసాయ రంగంలో ప్రత్యామ్నాయ పంటగా పశు గ్రాసన్ని సాగు చేసుకునే అవకాశం కల్పిస్తోంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతులకు ఏడాదికి సరిపడా పశువుల మేతతో పాటు.. సన్న చిన్నకారు రైతు కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు ఎంతో సహకారం అందుతోంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్దేశ్యం ప్రకారం జాబ్ కార్డు కలిగిన గ్రామీణ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పని కల్పనతో పాటు... వ్యక్తి గత ఉమ్మడి ఆస్తుల ఏర్పాటులో భాగంగా చేపట్టిన పనులు కేటగిరి "బి"కి సంబంధించి.. వ్యక్తి గత ఆస్తుల అభివృద్ధి చేసేందుకు గాను ఉపాధి హామీ పనులను వ్యవసాయ పనులకు అనుసందానం చేయడమైనది. ఈ పనుల్లో భాగంగా 5 ఎకరాల లోపు భూమి కల్గిన రైతులకు మరియు దుర్భలమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతు కుటుంబాలకు పశు గ్రాసం పెంపకం చేపట్టి సుస్థిర ఆదాయ మార్గాల ద్వారా వారు జీవనోపాధి పొందుటకు ఈ పథకాన్ని వర్తింప చేయడం జరుగుతుంది.

**లాభాల బాటలో పశు గ్రాసం సాగు.**

2021-2022 ఆర్థిక సంత్సరానికి జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం క్రింద 47 మంది రైతులు 50.45 ఎకరాల్లో పశు గ్రాసం సాగు చేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అందిస్తున్న ఉపాధి పనులు, రాయితీలు రైతులకు మరింత లాభదాయకంగా మారాయి. దీంతో గ్రామీణ రైతులు, రైతు కూలీలు ఉపాధి హామీ పథకంలో అనుసంధానం చేయబడిన పశు గ్రాసం సాగు కు మొగ్గు చూపుతూ ఉన్న ఊరిలోనే చక్కటి ఉపాధి అవకాశాలు పొందుతున్నారు.

**గడ్డి పెంపకంలో.. మహిళా రైతు ముందంజ.**

వల్లూరు మండలం లోని గోటూరు గ్రామానికి చెందిన.. జాబ్ కార్డు హోల్డర్ చింతా రుక్మిణమ్మ గడ్డి సాగు (పెంపకం) ద్వార ఉపాధి పొందుతూ ముందడుగు వేస్తున్నారు. సాధారణ వ్యవసాయ రైతు అయిన రుక్మిణమ్మ భర్త వీరారెడ్డి తో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న ఉపాధి హామీ పథకం ద్వార ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకుంటున్నారు. అతి తక్కువ పెట్టుబడితో, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ, ఆర్థిక సహకారంతో తనకున్న 2.20 ఎకరాల పొలంలో గడ్డి సాగు చేసి... మెరుగైన జీవనోపాధి పొందుతున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వార గడ్డి పెంపకం కోసం 2021- 2022 ఆర్థిక సంవత్సరంలో వల్లూరు మండలం గోటూరు గ్రామానికి చెందిన మహిళా రైతు చింతా రుక్మిణమ్మ గడ్డి పెంపకానికి అంచనా వేయగా... 2.20 ఎకరాలకు గాను గడ్డి సాగు చేసేందకు అంచనా మొత్తం రూ.2,26,000/- లుగా నిర్ణయించడమైనది. ఇందులో వేతనాలు క్రింద రూ.1,16,000/లు, సామాగ్రి క్రింద రూ:1,10,000/లు కలిపి మొత్తం రూ.2,26,000/లు ప్రకారం అంచనా వేసి క్షేత్రస్థాయిలో గడ్డి పెంపకం మొదలు పెట్టారు. గడ్డి పెంపకం చేపట్టిన అనంతరం పశు గ్రాసం పుష్కలంగా లభించడంతో పాటు మిగిలిన గడ్డిని ఒక ఎకరాకు రూ: 10,000/నుండి 12,000/ల వరకు అమ్ముకుంటున్నారు. పశు గ్రాసం సాగు చేపట్టక ముందు మహిళా రైతు రుక్మిణమ్మ.. 6 గేదెలకు వరిగడ్డి, వేరు శనగ, జొన్నసొప్ప లాంటివి కొనుకొలు చేసి వాములు నిలువ చేసి భద్రపర్చుటకు రూ:50,000/లు ఖర్చు చేసేది. అందుకు అప్పులు చేసి గేదెలకు పచ్చి గడ్డి కొనేవారు. కాని కొన్ని సందర్భాల్లో అధిక వర్షాలు, అగ్ని ప్రమాదాల వలన గడ్డి వాములు పనికిరాకుండా పోయేది. పంటలు వేసిన సమయంలో పొలాల గట్లకు ఉన్న గడ్డిని రోజంతా సేకరించిన ఒకటి లేదా రెండు మోపులు పచ్చి గడ్డి వచ్చేది. ఉన్న ఆరు గేదెలకు పచ్చి గడ్డి తక్కవ అయ్యేది. పశువుల నుండి పాల ఉత్పత్తి తగ్గుతూ వచ్చేది. ఉపాధి హామీ పథకం ద్వార బహువార్షిక గడ్డి పెంపకం చేపట్టిన అనంతరం మహిళా రైతు చింతా రుక్మిణమ్మ పాడి పరిశ్రమల ద్వార పశువులను పెంచి రెండు సంత్సరాలలో 6 పశు ల నుండి మరో 6 లేగ దూడలు తో కలిపి 12 పశువుల ఉన్నందున వాటిని మార్కెట్ లో అమ్మినా కూడా రూ: 2,00000/-లకు పైన ఆదాయం వస్తుంది. కాని వాటిని ఆమె అమ్మకుండా వాటి ద్వార రోజుకు 5 నుండి 6 లీటర్ల పాలను అమ్మడం ద్వారా రోజుకు రూ:500/ల చొప్పున ఒక సంత్సరానికి రూ:1,80,000/ సంపాదిస్తోంది. ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయబడిన పశు గ్రాసం పంటలను సాగు చేసుకొని.. తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చనడానికి రుక్మిణమ్మ చక్కటి ఉదాహరణగా చెప్పవచ్చు. పశుగ్రాసం సాగుబడికి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది, వ్యవసాయ పంటలు కలిసిరాక.. కష్టాల సాగులో కొట్టుమిట్టాడుతున్న రైతన్నలకు ఉపాధి హామీ పథకం ద్వారా అందుతున్న పశుగ్రాసం సాగుబడి ప్రోత్సాహం.. కరువు రైతుకు లాభదాయకమైన ఉపాధిని అందిస్తోంది. వల్లూరు మండలంలో జాబ్ కార్డుదారు రుక్మిణమ్మ ఈ పథకాన్ని చక్కగా సద్వినీ యోగం చేసుకుంటోంది. ఆమెకు ఇప్పటి వరకు 208 పనిదినాలు కల్పించి రూ:1,18,694/-లువేతనాలు చెల్లించడం జరిగింది..

## ఎమ్మెల్యే నవాజ్ బాషాకు మరోసారి అవకాశం

**- మదనపల్లి అభ్యర్థిగా ఖరారు చేసిన అధిష్టానం**



**మదనపల్లె,మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా,మదనపల్లి అభ్యర్థిగా ఎమ్మెల్యే నవాజ్ బాషాకు పార్టీ అధిష్టానం మరోసారి అవకాశం కల్పించింది. నియోజకవర్గంలో ఆయన పార్టీ కార్యక్రమాలను అన్నింటినీ విజయవంతంగా నిర్వహించారు. అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. ఎటువంటి అవినీతి,అక్రమాలు తావు లేకుండా ఆయన పాలన సాగించారు. దీంతో సర్వేలన్నీ నవాజ్ బాషాకు అనుకూలంగా రిపోర్టులు వెల్లడించడంతో అధిష్టానం మరోసారి ఆయన వైపు మొగ్గు చూపింది. దీంతో మదనపల్లి నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ అభ్యర్థిని మారుస్తారనే ఊహాగానాలకు తెరపడింది.

## ఏడు అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం

**రాజుపాళెంమేజర్ న్యూస్:** మండల పరిధిలోని పర్లపాడు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దేరంగుల బాల నరసింహులు పై కేసు నమోదు చేసినట్లు రాజుపాళెంఎస్ ఐ రాజగోపాల్ తెలిపారు. శనివారం బాల నరసింహులు నుంచి ఏడు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. మండలంలో అక్రమంగా ఎక్కడే గాని మద్యాన్ని అమ్మితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ హెచ్చరించారు.

## అంతర్జాతీయ తెలుగు మహాసభలకు ఆహ్వానం

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆద్వర్యంలో 2024 సంవత్సరం జనవరి 5,6,7 తేదీలలో రాజమండ్రి నగరంలో జరగబోవు "రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభల"కు బద్వేలు నియోజకవర్గ ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి ని, మరియు కాశినాయన మండల వైయస్సార్సీపి కన్వీనర్ విశ్వనాథ రెడ్డి ని జిల్లా సంచాలకులు బొల్లు రామ్మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య మరియుగురుమూర్తి లు మర్యాదపూర్వకంగా కలసి వారికి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.



# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే జగనన్న ఆశయం

### రాష్ట్ర హజ్ హౌస్ కమిటీ డ్కెరెక్టర్ షేక్ మునీర్ – దివ్యాంగునికి ట్రైసైకిల్ పంపిణీ



**వేంపల్లె మేజర్ న్యూస్** : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే సీఎం జగన్ ఆశయ లక్ష్యమని రాష్ట్ర హజ్ హౌస్ కమిటీ డ్కెరెక్టర్ షేక్ మునీర్ అన్నారు. శనివారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పంపిణీ చేసిన ట్రైసైకిల్ ను దివ్యాంగునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం పాలన అందిస్తుందని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందేలా కృషి చేస్తుందన్నారు. అలాగే అన్ని వర్గాల వారికి వివిధ రంగాల్లో సముచిత స్థానం కల్పించిన ఘనత కూడా సిఎం జగన్‌కు దక్కిందన్నారు. దేశంలోనే ముస్లింలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఛైర్మన్, డైరెక్టర్ నామినేటెడ్ లలో కీలక పదవులు కల్పించిన ఘనత సీఎం జగన్ దేనన్నారు. దివంగతనేత డాక్టర్ వైఎస్ఆర్ ముస్లింలకు అండగా నిలిచి 4 శాతం రిజర్వేషన్లు కల్పించగా.. తనయుడు సిఎం జగన్అందుకుఅనుగుణంగాముస్లిం సమాజాభి వృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు వివరించారు. వేంపల్లె పట్టణంలో ముస్లిం జనాభా ఎక్కువ శాతం ఉన్నందున.. ఇక్కడ ఉర్దూ ఎలిమెంటరీ, హైస్కూల్ ఉన్నప్పటికీ, ఉన్నత చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తున్న నేపథ్యంలో ఇక్కడే ఉర్దూ జూనియర్ కళాశాలను మంజూరు చేశారన్నారు. వచ్చేనెలలో కళాశాల ప్రారంభోత్సవం ఉంటుంద న్నారు. అంతేకాకుండా అన్నకు తగ్గ తమ్ముడిగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముస్లింల అభివృద్ధికి, సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేంపల్లె పట్టణం పాతపేటకు చెందిన దివ్యాంగుడు సత్తార్(46)కు బ్యాటరీతోపనిచేసేట్రైసైకిల్ ను అందజేశారన్నారు. తమ సమస్యను గుర్తించి అండగా నిలిచిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని దివ్యాంగ కుటుంబ సభ్యులు దీవించారు. రాష్ట్రానికి ఇలాంటి ముఖ్యమంత్రి ఉండడం నిజంగా రాష్ట్ర ప్రజల అదృష్టమని, మళ్లీ జగనన్నేముఖ్యమంత్రికావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాదిఖాన కమిటీ చ్కెర్మన్ బిఎస్షేక్షావలి, మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా,ఎంపిటిసిలుకటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, వార్డుసభ్యులు బషీరూన్, బండల షకూర్, కంతూరి వెంకటేష్, సచివాలయ కన్వీనర్లు నసీమ్ బాషా,ఆదినారాయణ,బికారి పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం...

### – ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధేధ్యేయంగాముందుకెళ్తున్నామని తంబళ్ల పల్లెఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారంగడపగడపకుమన ఎమ్మెల్యే కార్యక్రమం లో భాగంగా బి. కొత్తకోట మండలం సూరపు వారిపల్లి పంచాయతీలోని కొత్త వుడియం, దయా లపల్లి, సూరుపువారిపల్లి, చలిమామిడి, నామాల పల్లి,బలసరిపెంట, గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశామని తెలిపారు. గ్రామాల్లో పర్యటిస్తూ అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన పలు సమస్యలను సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, ఎంపీడీవో శంకరయ్య, స్థానిక సర్పంచ్ రామక్క రెడ్డప్ప, ట్రాన్స్కో ఏఈ గిరి, మండల కో ఆప్షన్ సభ్యులు నాసిర్ వల్లి, వైసిపి నాయకులు వెంకట్ రెడ్డి, రెడ్డీశ్వర్ రెడ్డి, కుంచె శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ఎస్ఎస్ ఫయాజ్, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి నీరు అందాలి

### ఉపరితల జలాశయాన్ని పరిశీలించిన సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డి



**వల్లూరు మేజర్‌న్యూస్ :** వల్లూరు గ్రామపంచాయతీలో ప్రతి ఇంటికి నీరు అందాలి అని గ్రామ సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డి అన్నారు, 30 లక్షలు రూపాయలతో గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఎస్సీ కాలనీలో ఏర్పాటుచేసిన ఉపరితల జలాశయాన్ని మండల వైసీపీ నాయకులు శ్రీ ఈశ్వర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ తాడిగొట్ల అమర్నాథ్ రెడ్డి, వల్లూరు గ్రామ సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డిలుపరిశీలించారు. కాలనీలో నీటి సరఫరా కోసం ఏర్పాటు చేస్తున్న పైప్లైన్ పనులను చూడడంతో పాటు ప్రజల సౌకర్యార్థం వారు కోరిన విధంగా పనులు చేపట్టాలంటూ కాంట్రాక్టర్ కు దిశా నిర్దేశం చేశారు. అనంతరం స్థానికులతో చర్చించారు. త్రాగునీరు అవసరం ఉన్న ప్రతి చోట పైప్ లైన్ వేయించుకునేలా చూసుకోవాలన్నారు. ఇంకా ఎక్కడైనా పైప్ లైన్ అవసరం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు, తమ కాలనీకి సంబంధించిఇండ్లకుసమీపంలోనేస్మశానం ఉందని అక్కడి వరకు పైప్లైన్ వైపు ఉంటె బాగుంటుందని గ్రామ ప్రజలు కోరారు. దింతో అధికారులతో సర్పంచ్‌చర్చించారు.అదే విదంగా లింగాయపల్లికు పోయే తాగునీటి పైపులు పగిలిపోవడంతో తమ ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉంటుందని దీంతో విష పురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పగిలిపోయిన పైపులను వెంటనేమరమ్మతులుచేసి నీటి వృధా అరికట్టాలని అధికారులకు సూ చించారు. ఇళ్ల చుట్టూ ఉన్న ముళ్ళకంప చెట్లను కూడా తొలగించాలని ఆయన గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రామ మూర్తి,స్థానికఎంపిటిసిసభ్యుడు ఓ సుబ్బరాయుడు, సుబ్బ రామిరెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, హనుమంత రెడ్డి, స్థానికులు తదితరులు ఉన్నారు.

# శ్రీరాముడు అందరివాడు, సకలగుణాభి రాముడు

### – డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** శ్రీరాముడు అందరివాడు, సకలగుణాభి రాముడని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతల ఊరేగింపు శనివారంవేంపల్లెలోఅంగరంగ వైభవంగా జరిగింది. తులసిరెడ్డి మాట్లాడుతూ మహావిష్ణువు దశవతారాల్లో 7వ అవతారం రామవతారం అన్నారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం త్రేతాయుగంలో మహావిష్ణువు శ్రీరాముడు, ఆది శేషుడు, లక్ష్మణుడు, శంఖుచక్రాలు భరత శత్రుఘ్నులుగా, శ్రీమహాలక్ష్మి సీతగా అవతరించారన్నారు.ఆదర్శప్రాయుడైనమానవుడు ఎలా ఉండాలో శ్రీరాముడు సమాజానికి చూపించాడన్నారు. పితృవాక్య పరిపాలకుడు, ఏకపత్నీవ్రతుడు, ధర్మానికి ప్రతిరూపంగా, శ్రీరామ చంద్రుడు రానించారన్నారు.

# శ్రీచైతన్యలో కొత్త ఏడాది సంబరాలు

**వేంపల్లె మేజర్‌న్యూస్**: స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో కొత్త ఏడాది 2024 సంబరాలు వైభవంగా నిర్వహించారు. శనివారం ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక వేషధారణలతో ఆట పాటలతో అలరించారు. అలాగే పాఠశాల ఆవరణమంతా అలంకరణ చేశారు. అనంతరం చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ పాత ఏడాదికి విడ్కోలు పలుకుతూ..కొత్త ఏడాదిని స్వాగతం పలుకుదామని చెప్పారు. వచ్చే నూతన ఏడాదిలో ప్రతి ఒక్కరూ సంతోషకరమైన జీవితాన్ని గడిపేందుకు కృషి చేయాలన్నారు. అంతేకాకుండా విధ్యార్థులు విద్య పట్ల శ్రద్ధ వహించి, మంచి ఉత్తీర్ణత, గుర్తింపు సాధించాలన్నారు. అలాగే తల్లిదండ్రుల పట్ల మంచి స్వభావం కలిగి ఉండాలని, సమాజ సేవలో పాల్గొనాలనికోరారు. ఈసంబరాల కార్యక్రమంలో పాఠశాల డ్కెరెక్టర్లు బి.చైతన్ రెడ్డి,బి.చైతన్యరెడ్డి,ఉపాధ్యాయుల బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# నిరుపేద దివ్యాంగురాలికి మోటర్ సైకిల్ వితరణ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్** : ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో అమృత నగర్ కు చెందిన మాబు చాన్ అనే దివ్యాంగురాలికి నార్త్ అమెరికా నందు గల లాస్ ఏంజిల్స్ రాయలసీమ అసోసియేషన్ వారి సహకారంతో ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం వద్ద ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ సలహాదారుడు సి.వి. సుబ్బారావు చేతుల మీదుగా 3చక్రాల మోటర్ బైక్ ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ తన చిన్ననాటి మిత్రురాలు పూజ ఆమె భర్త రాము లాస్ ఏంజిల్స్ రాయలసీమ అసోసియేషన్ వారి సహకారంతో లక్ష యాభై వేల రూపాయలు విలువ చేసే మూడు చక్రాల వాహనం అందజేయడం సంతోషం అని అందుకు సహకరించిన పూజా రాము గారికి అలాగే లాస్ ఏంజిల్స్ లోని రాయలసీమ అసోసియేషన్ వారికి ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియ జేయడం జరిగినది. అలాగే సంస్థ గౌరవ సలహాదారుడు సి.వి.సుబ్బారావు మాట్లాడుతూ దివ్యాంగురాలని బాధపడకుండా ఇతరులతో పోటీపడుతూ ముందుకుసాగిఉన్నతమైనశిఖరాలుఅధిరోహించాలనికోరారు. ఈ కార్యక్రమంలోఆదరణస్వచ్ఛందసేవాసంస్థలోనికార్యదర్శి మాధవ, సహాయ కార్యదర్శి సాయి,అమరావతిశ్రీకాంత్,సుధాకర్ రెడ్డి, ఉప్పు మల్లికార్జున, శేఖర్, విజయ, మీకోసం సేవా సంస్థ అధ్యక్షుడు పుల్లగూర విష్ణు వర్ధన్, ప్రసన్న ఆంధ్రా వీక్లీ పత్రిక ఎండి ,సీఈఓ బొలిశెట్టి రెడ్డి ప్రసన్న పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### సీఐ తమ్మిశెట్టి మధు



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు సర్కిల్ పరిధిలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సీఐ తమ్మిశెట్టి మధు తెలిపారు. 31వతేదీ ఆదివారం సాయంత్రం నుంచి ప్రధాన రహ దారుల్లో అతిగా మద్యం సేవించి వాహనం నడపటం, మైనర్లు వాహనాలు నడపటం చేయకూడదని అన్నారు.ప్రజలకు ఇబ్బందికరమంగా బహిరంగ ప్రదేశాల్లో కేక్ లు కటింగ్ చేయటం వంటి పనులు చేసిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే డ్రంకన్ డ్రైవ్ కేసులు కూడా నమోదు చేస్తామని సీఐ తమ్మిశెట్టి మధు విలేకరుల సమావేశంలో తెలిపారు

# మిట్స్ కళాశాల విద్యార్థులకు ఇంట్రమొరేల్స్ పోటీలు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** కురబలకోట మండలం,మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు శనివారం స్పోర్ట్స్ క్లబ్ వారు విద్యార్థులకు ఇంట్రమొరేల్స్ పోటీలను నిర్వహించారు.ఇందులో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల జీవితాలలో ప్రాధాన పాత్ర పోషిస్తాయని,క్రీడల వల్ల ఎన్నో లాభాలున్నాయన్నారు.నిజానికి,విద్యార్థులకు ప్లేగ్రౌండ్ కు అలవాటు చేయడం ఎంతో మంచిదని,ఆరోగ్యకరంగా విద్యార్థులు ఎదగాలని విద్యార్థులు అనుకుంటే కచ్చితంగా క్రీడలను అలవాటు చేసుకోవాలన్నారు.ఎంతో మంది విద్యార్థులు ఒబేసిటీతో బాధపడుతున్నారని,అటువంటి సమస్యలను అధిగమించాలంటే కచ్చితంగాక్రీడలలోపాల్గొనేఅలవాటు చేసుకోవాలన్నారు.విద్యార్థులు మానసికంగా,శారీరకంగాఆరోగ్యంగాఎదిగేందుకుస్పోర్ట్స్ఉపయోగపడతా యన్నారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ,బాడ్మింటన్, క్యారమ్ విద్యార్థునులకుత్రో బాల్, కబడ్డీ,చెస్ తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు,మెడల్స్ప్రశంసాపత్రాలను నిర్వహించినారు.ఫిసికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్,సాక్ కో–ఆర్డినేటర్ డాక్టర్ సమీనా పాల్గొన్నారు.



## ఏపీ ఎండీసీ ఫౌండేషన్ సహకారంతో కుట్టు మిషన్లు వితరణ




**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలోని శని వారం మధ్యాహ్నం డాల్ఫిన్ దేల్ స్కూల్ నందు ఆంధ్ర రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఏపీఎండీసి ఫౌండేషన్ వారి సహకారంతో స్కిల్ హబ్లో శిక్షణ పొందిన రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన నూటా ఇరవై మంది మహిళలకు కుట్టు మిషన్లు ను డాల్ఫిన్ ఆవరణంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు , ఏపీ ఎండీసీ ఎండి వెంకటరెడ్డి, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి విచ్చేసారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా నూటా ఇరవై మహిళలకు కుట్టు మిషన్లు ను అందజేశారు.ఈ కార్యక్రమంలోసీపీవో సుదర్శన్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ జీఎం గోపీనాథ్,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమనవర్మ,జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, సర్పంచ్ బుడిగి శివయ్య, బీసీ మానిటరింగ్ సభ్యులు సుబ్రహ్మణ్యం,ఎంపీటీసీ ప్రసాద్ రెడ్డి, రమణారెడ్డి,శివారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలసపాడులో ఆడుదాం ఆంధ్ర కబాడ్డి పోటీలు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కలసపాడు మండల పరిషత్ కార్యాలయం సమీపంలోని గ్రౌండ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాయువకులకుకబడ్డీఆటలనుఆడించే కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ బీ మాట్లాడుతూ యువత శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడలుఎంతో ప్రాముఖ్యమైనవని క్రీడలవల్ల దేహదారుఢ్యం, ధైర్యం ఉల్లాసం ,ఉత్సాహం ఫోన్ ఎందుకు దోహదం చేస్తాయని తెలిపారు, క్రీడలు యువత ఎంతో నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి , పిఓపిఆర్డి మురారి పలువురు నాయకులు మండల అధికారులు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మానవత సర్వసభ్య సమావేశం

– చైర్మన్ బి.చక్రపాణిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రతినెలా చివరిన నిర్వహించే మానవత సర్వసభ్య సమావేశం నేడు ఆదివారం ఉంటుందని చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో మానవత ఆధ్వర్యంలో చేపట్టే వివిధ సేవా కార్యక్రమాలు ప్రణాళిక బద్దంగా ముందుకెళ్లెందుకు సభ్యుల తీర్మానాన్ని ఆమోదించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేసేందుకుకృషిచేయాలనిపిలుపునిచ్చారు.స్థానికశ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఉదయం8. 30నుంచి సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు.

## నారా లోకేష్ కలిసిన పులికొండ



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండలపరిధిలోనిచిలమకూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వ్యక్తి నందమూరి అభిమాని పులికొండ మండలంలో తెలుగుదేశం చేపట్టే ప్రతికార్యక్రమానికి, తెలుగుదేశంపార్టీనాయకులకు, కార్యకర్తలకుఅందుబాటులోఉండే పులికొండ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ ను మర్యాదాపూర్వకంగా విజయవాడ, ఉండవల్లి తన నివాసం కలిసి ముందుస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆయనను, లోకేష్ స్థానిక రాజకీయాల గురించి అడిగి తెలుసుకున్నరన్నారు.

# వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి సేవలు వెలకట్టలేనివి

– ప్రముఖ ఎముకలు,నరాల వైద్యులు జి.రామిరెడ్డి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలం, కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువు మిట్టనందు గల వెలుగు ప్రత్యేక పాఠశాలకు మరియు వెలుగు వృద్ధాశ్రమానికి మదనపల్లి,సొసైటీ కాలనీలో ఉన్నటువంటి సహస్ర ఆర్థోపెడిక్ హాస్పిటల్ అధినేత డాక్టర్ జి.రామిరెడ్డి,అశోక్ కుమార్ ఫిజియోథెరపిస్ట్,శంకర్ఓటి టెక్నీషియన్ విచ్చే శారు.వీరికి వృద్ధులు, చిన్నారులు పుష్పగు చ్ఛాలతో స్వాగతం పలి కారు.మొదటగా వృద్ధాశ్ర మంను సందర్శించి వృద్ధులను ప్రేమతో పలక రించి వారి యోగక్షేమాలను తెలుసుకుని అందరు సంతోషంగా ఉన్నారని, అదేవిధంగా మీరందరూ సదాకాలం సంతోషంగా ఉండాలని తెలిపారు. ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది ఎంతో కష్టమైన ఇష్టంగా చేస్తున్నారని తెలిపారు.అనంతరం సోషల్ వర్కర్ యం.గీత వృద్ధాశ్రమం కార్యకలాపాల గురించి వివరిం చారు.డాక్టర్ జి.రామిరెడ్డి ప్రతి వృద్ధ మహిళను పలకరించి వారికి తగిన సలహాలు సూచనలను తెలిపారు. అలాగే అశోక్ కుమార్ ఫిజియోథెరపిస్ట్ వృద్ధులకు కొన్ని ఫిషియో థెరపీలోని వ్యాయా మాలను చేసి చూపించారు. డాక్టర్ జి.రామిరెడ్డి మాట్లాడుతూ ఇంత మంది దివ్యాంగులకు విద్యాబుద్ధులు చెప్పడం,వృద్ధులకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయమనీ వెలుగు నిర్వాహకులను అభినందించారు.అలాగే ఎటువంటి సమస్య ఉన్న సహస్ర హాస్పిటల్ సిబ్బంది అందుబాటులో ఉంటారనితెలిపారు.ఇంకామీదట నెలకి రెండు సార్లు వెలుగు సంస్థకి విచ్చేసి తనవంతు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.చివరగా జి.రామిరెడ్డి ఈ వెలుగు సంస్థకి సేవలందించే అవకాశం మరియు భాగ్యాన్ని ఇచ్చిన వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగుకన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి, సిబ్బంది పిల్లలు, వృద్ధులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్ర లక్ష్యం

– ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి




క్రికెట్ ఆటలో పాల్గొన్న క్రీడాకారులు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేలా నిర్వహిస్తున్న ఆడదాం ఆంధ్ర పోటీల ప్రధాన లక్ష్యం అని మండల అభివృద్ధి అధికారి అన్నపురెడ్డి జగదీశ్వర రెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గ్రామస్థాయి పోటీలు జరుగుచున్నా యి. మండల పరిధిలోని కృష్ణం పల్లె గ్రామంలో శనివారం ఉత్కంఠ భరితంగా క్రికెట్ పోటీలను నిర్వహించారు. గ్రామస్థాయిలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జగదీశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులకు, మంచినీటి సౌకర్యం, ఆర్చి గేటు, బ్లాక్ బోర్డు, ఆటలు చూసేందుకు వచ్చిన వారికి సేమియా ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. కాన గూడూరు, ఇడమడక సచివాలయ పరిధిలోని క్రీడాకారులు కూడా కృష్ణం పల్లె గ్రామంలో ఆడుదాం ఆంధ్రాలో పాల్గొన్నారు. దేశంలోనే అతిపెద్ద మెగా టోర్నీ ఆడుదాం ఆంధ్రా అని, ఈ క్రీడా సంబరాలు దేశ చరిత్రలోనే ఒకమైలు రాయిగా నిలబడి పోతుంద న్నారు. ఊరూరా పండుగ వాతావరణంలో ఈ క్రీడాపోటీలుజరుగుతున్నాయనీఅన్నారు. ఆడు దాం. గ్రామస్థాయిలోని ఆణిముత్యాలను వెలికితీసి వారిని ప్రపంచానికి పరిచయం చేయడం ఒకటైతే..వ్యాయామం,క్రీడలవల్ల అనారోగ్య సమస్యలు దూరమైపోతాయ నేది రెండో ఉద్దేశం అని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ఆలోచనల తోనే ఆ కార్యక్రమం రూపకల్పన అన్నారు. స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు, క్రీడాకారులు, పంచాయతీ కార్యదర్శులు, పిఈటి మాస్టర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలలో పోలీస్ వారి నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

– మండల ప్రజలందరికీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు:ఎస్సై నాగ మురళి




**కలసపాడు మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరానికి సుఖ సంతోషాలతో స్వాగతం పలకండి. హోటల్లు ,బ్రాందీ షాప్ ,దగ్గర పోలీసులు విధించిన ఆంక్ష లను అనుసరించి నడుప.వలేనుఅక్రమంగా అధిక ధరలను స్వీకరిస్తూ మందుబాబులకు సిట్టింగ్ ఇచ్చే హోటల్స్‌పై చర్యలు తప్పవు పటాకులు పేల్చేవారు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేసుకోవాలి. యువకులు ద్విచక్ర వాహ నాలకు సైలెన్సర్లు తీసేసి ప్రజలకు ఇబ్బందికరగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవనీ, మండల ప్రజల కలసపాడు ఎస్సై నాగ మురళి హెచ్చరించారు.ఈ సందర్భంగా శనివారం స్థానిక ఎస్సై నాగ మురళి మండల ప్రజలకు పలు సలహాలు, సూచనల తోపాటు హెచ్చరికలు చేశారు.రాబోయే నూతన సంవత్సర వేడుకల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మండల ప్రజలందరికీ ఉందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలకు ముందు ఈ ఏడాది డిసెంబర్ 31 న రాత్రి ప్రజలు సంబరాలు చేసుకునే సమయంలో సుఖ సంతోషాలతో కుటుంబంతో కలసి చేసుకోవాలని సూచించారు..రోడ్లపైబహిరంగంగా శాంతి భద్రతలకు విఘాతం కలుగు లాగున ప్రవర్తిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి రోడ్లపై తిరుగే వారు అటువంటి అతిగా ఆక్రమ పద్ధతులను మాను కోవాలని హెచ్చరించారు. హోటల్స్ సమయానుకూలంగా నిర్వహించటంతో పాటు ముగించాలని అన్నారు., యువకులు రోడ్లపై సైలెన్సర్లు తీసేసి అధిక శబ్దంతో తిరిగినా లేక రోడ్లపై పటాకులు పేల్చిన పోలీసులు అదుపులోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు.. కాబట్టి మండల ప్రజలు పండుగ వేళ ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు తెచ్చుకోకుండా కుటుంబంతో సంతోషంగా పండుగ దినాన్ని జరుపుకొని ఆనందించాలని ఎస్సై నాగ మురళి తెలియజేశారు.

# సంగటితిమ్మాయ్యపల్లెలో ఉచిత పశు వైద్య శిబిరం

– పశువుల పట్ల జాగ్రత్తలు వహించాలి – పశువైద్యాధికారి డాక్టర్ ఏ. పనింద్ర రెడ్డి



పశువులకు వైద్యం చేస్తున్న డాక్టర్ ఫణీంద్రారెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** పశువుల పట్ల రైతులు జాగ్రత్తలు వహించాలని దువ్వూరు పశు వైద్యాధికారి డాక్టర్ ఫణీంద్రా రెడ్డి పేర్కొన్నారు. శనివారం రిలయన్స్ ఫౌండేషన్ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సంగటి తిమ్మాయ పల్లె గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ పనింద్ర రెడ్డి పాల్గొని పశువులకు ఉచిత వైద్యమును అందించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పనింద్ర రెడ్డి మాట్లాడుతూ పశు రైతు లు వైద్యుల సూచన మేరకు మినరల్ మిక్సర్ ఇచ్చినట్లు అయితే పశువులు సకాలంలో ఎదకువచ్చి,కట్టునిలుస్తుంది.రైతులు ఎద లక్షణాలు గమనిస్తూ లక్షణాలు కనబడగానే రైతులు ఎద సూదులు పశువులు ఆసుపత్రిలో వేయించు కోవాలని, రైతులు పశువుల తో పాటు పశు వైద్యశాలను సంప్రదించాలని రైతులకు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో 40 పశువులు,185 జీవాల కు వైద్యము అందించారు. అలాగే రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి అమీర్ మాట్లాడుతూరైతులువాతావరణ, వర్షము సమాచారము, వ్యవసాయ పశు పోషణ సమాచారం కోసం ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1800 419 8800 ను సంప్రదించి ఉచిత సలహాలు సూచనలను పొందవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి పనింద్ర రెడ్డి, సిబ్బంది రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి అమీర్ సంగటితిమ్మాయ్యపల్లె గ్రామ రైతులు పాల్గొన్నారు.



# కోరికలను తీర్చే... శ్రీఓబులేశ్వర స్వామి

- ప్రతి ఏడాది జనవరి 1న శ్రీలక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవం
- పురాతనమైన 2 వేల అడుగుల ఎత్తులో శ్రీ ఓబులేశ్వరస్వామి దేవస్థానం
- భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయండి
- ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు బి.చక్రపాణిరెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఎన్నో పుణ్యక్షేత్రాలను దర్శించుకుని మన జన్మలను ధన్యం చేసుకుంటామని, కానీ అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండల పరిధిలోని కోనంపేట సమీపంలోని బి.యర్రగుడి గ్రామ వద్ద వెలసిన శ్రీ ఓబులేశ్వర స్వామి దేవస్థానం ఎంతో పురాతనమైందని.. దాదాపు 2 వేల అడుగుల ఎత్తులో, 70 అడుగుల మేర కోనేరుతో ప్రసిద్ధిగాంచిందని ఆలయ కమిటీ సభ్యుడు బి.చక్రపాణిరెడ్డి అన్నారు. ప్రతి ఏటా జనవరి 1 వ తేదీన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భక్తులు తము కోరిన కోరికలను తీరుస్తూ.. వివాహం కానీ వారికి వివాహం, సంతానం లేని వారికి సంతనప్రాప్తీ కలుగుతుందని, ధనుర్మాసంలో నరసింహ స్వామికి పూజలు చేయడం వల్ల మంచి శుభ ఫలితాలు లభిస్తాయని అర్చకుల ప్రతిపాదన.ఉమ్మడి కడప జిల్లాలోని పలు ప్రాంతాల్లో నుంచి వేలాది భక్తులు ప్రతి ఏటా జనవరి 1న శ్రీలక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవాన్ని తిలకిస్తారని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వివరించారు. ఉదయ 7.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు కళ్యాణోత్సవ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని బండ్రెడ్డి రెడ్డెమ్మ,, బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి, కుమారులు, కోడళ్లు జరిపిస్తారని తెలిపారు. అంతేకాకుండా బండ్రెడ్డి రెడ్డెమ్మ, బండ్రెడ్డి ధర్నారెడ్డి దంపతులు విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు, భక్తులు నూతన సంవత్సరం సందర్భంగాస్వామివారి అభిషేక కళ్యాణోత్సవాలను తిలకించి, కృపాకటాక్షము, తీర్థ ప్రసాదాలను స్వీకరించాలనిఆలయ కమిటీ సభ్యుడు బి.చక్రపాణిరెడ్డి తెలిపారు.అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్క భజన కూడా ఉంటుందని వివరించారు.



# ఘనంగా మురగేషన్ పిచ్చిముత్తు 31వ వర్ధంతి

హాజరైన వివిధ స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ తండ్రి మురగేషన్ పిచ్చిముత్తు 31వ వర్ధంతిని శనివారం సంస్థ ఆవరణలో చాలా ఘనంగా జరుపుకున్నారు.ఈ సంస్మరణ సభకు అధ్యక్షులుగా టూ టౌన్ ఎస్ఐ వెంకటసుబ్బయ్య, ప్రత్యేక ఆహ్వానితులుగా పేస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు వి.ఎస్.రెడ్డి,ప్రముఖ అడ్వకేట్ బాలజ్యోతి, గ్రామజ్యోతి సొసైటీ సుభద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా మురగేషన్ పిచ్చి ముత్తు ఒక వీధి బాలుడుగా అనాథగా జీవితాన్ని ప్రారంభించినా కూడా ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా శ్రీశైలం డ్యాంలో పనిచేసి తన జీవితానికి ఒక సార్ధకత సాధించుకున్న వ్యక్తి,వారి కుమారుడు ఎంపీ ఆనందన్ తన తండ్రి పడిన కష్టాలు ఏ బిడ్డ పడకూడదని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి 82 మంది బిడ్డలను అక్కున చేర్చుకుని పది మంది వృద్ధులకు ఆశ్రయమిస్తూ ప్రతి సంవత్సరం తన తండ్రివర్ధంతిరోజునస్వెటర్లు,శాలువాలు, మఫ్లర్లు ,దుప్పట్లు పంచడం గొప్ప విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి,ముత్తుఆంగ్లమాధ్యమపాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది సంస్థ కోశాధికారిగిరిజమాల్,సంస్థ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు, జన రల్ సెక్రెటరీ కవిత రాణి,వివేకానంద ఆశయ అసోసియేషన్ సభ్యులు భానుప్రకాష్,మల్లికార్జునరెడ్డి,ప్రసాద్ పాల్గొన్నారు.




# మొరసు కాపుల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

– మొరసు కాపు రెడ్డి సంఘం నాయకుల హెచ్చరిక

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,తంబళ్లపల్లి మండలానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొని ఇంటికి తిరిగి వెళుతుండగా కాపుకాసి,ద్విచక్ర వాహనాన్ని ఢీకొనిదారుణంగాకొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మొరసు కాపు రెడ్డి సంఘం అధ్యక్షులు రమేష్ రెడ్డి అన్నారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ దాడికి కారకులైన వారిపై కఠినంగా చర్యలు తీసుకుని వారిని జిల్లా నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.గోపాల్ రెడ్డిపై దాడి అమానుషమన్నారు. మొరసు కాపు రెడ్లపై దాడులు చేస్తూ హేళనగా మాట్లాడడం జరుగుతోందని,తాము కన్నెర్ర చేస్తే రాజకీయ నేతల తలరాతలు మారిపోతాయని హెచ్చరించారు. అనంతరం వై.సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ గోపాల్ రెడ్డి వయసును గౌరవిం చకుండా విచక్షణ రహితంగా దాడి చేయడం బాధాకరమని,ప్రజాస్వామ్యంలో మనం ఉన్నామా అని ఆవేదన వ్యక్తం చేశారు. మొరసుకాపుల్లోచిచ్చుపెట్టిరాజకీయలబ్ధి పొందాలని చూస్తున్నారని అలాంటి వాటిని తిప్పి కొడతామని ప్రకటించారు.జాతి యావత్తు ఏక తాటిపైకి కలిసి రావాలని పిలుపునిచ్చారు.దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి జిల్లా నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర ˜మంలో సంఘం ఉపాధ్యక్షులు తరుగు శివారెడ్డి, పివి జయరాం రెడ్డి,గౌనివారివెంకటేశ్వరరెడ్డి,ప్రతాప్‌రెడ్డి,వై. ఈశ్వర్‌రెడ్డి,బయ్యారెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

# నిజాయితీకి పదోన్నతి : పాముల బ్రహ్మానంద రెడ్డి



**జమ్మలమడుగు,మేజర్ న్యూస్:** నిజాయితీ,నిక్కచ్చితనానికి నిలువెత్తు నిదర్శనంగా పేరు గాంచిన జమ్మలమడుగు డిఎస్పీ నాగరాజుకు అడిషనల్ ఎస్పీగా పదోన్నతి రావడం హర్షించదగిన విషయమని జమ్మలమడుగు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాముల బ్రహ్మానంద రెడ్డి అన్నారు. జమ్మలమడుగు డిఎస్పీ నాగరాజు పదోన్నతి సందర్భంగా శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జమ్మలమడుగు డిఎస్పీగా నాగరాజును నాలుగున్నర ఏళ్లుగా తాను చూస్తున్నానని,ఇంతవరకు ఎటువంటి మచ్చలేకుండా ఆయన చేసిన పోలీసింగ్ అద్భుతమని అన్నారు. పేద,బడుగు వర్గాలకు సైతం ఆయన అందుబాటులో వుండి పోలీస్ సేవలు అందించారని అన్నారు.ఫ్యాక్షన్ రాజకీయాలు నడిచే సున్నితమైన జమ్మలమడుగు ప్రాంతంలో ఏ రాజకీయ నాయకుడు కూడా వేలెత్తి చూపలేని విధంగా ఆయన వ్యవహరించిన తీరు ఆదర్శనీయం అన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా నీది ఇటువంటి సమస్యలు లేకుండా నీతి నిజాయితీతో పని చేశారని అన్నారు ఇలాంటి డిఎస్పికి పదోన్నతి రావడం ఆనందంగా వున్నా ఆయన పదోన్నతిపై తన సేవలు కర్నూలు జిల్లాకు చెం దడం కొంత బాధిస్తోంది అని,ఆయన సేవలు కోల్పో వాల్సి రావడం కొంత బాధిస్తోంది అన్నారు. ఆయనలా పోలీసింగ్ నిర్వహించడం ఇతర పోలీసులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**సింహాద్రిపురం మేజర్ న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కోవరంగుట్టపల్లి సింహాద్రిపురం మండలం లో 2023 వ సంవత్సరం నకు ముగింపు పలుకుతూ 2024 నూతన ఆంగ్ల సంవత్సరం నకు ఆహ్వానం అందిస్తూ పాఠశాల లోని విద్యార్థులచేత ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేయడం జరిగింది. రాబోయే నూతన సంవత్సరం లోవిద్యార్థులందరిజీవితాలలోమంచిగాజరగాలనివారుఎల్లప్పుడు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందదాయకంగా ఉండాలని ఆశీ స్సులు, దీవెనలుఅందచేయడంజరిగింది.ప్రధానోపాధ్యాయులుశ్రీనువ్వు. రామ సుబ్బారెడ్డి, ప్రశాంతి, జ్యోతి, సిఆర్‌పిసి సురేంద్ర నాథ్ రెడ్డి పాల్గొన్నారు



# కడప ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో స్పెషల్ క్యాంపు



**కడప మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల బాయ్స్ కడప కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు మూడవరోజు శుక్రవారం జరిగినది ఈ సందర్భంగా క్యాంపు నిర్వహించిన వారు మాట్లాడుతూ సింగపూర్ టౌన్షిప్ నందు మెడికల్ చెకప్ మెడికల్ అవేర్నెస్ ప్రోగ్రాం కార్యక్రమం జరిగినది. ఈ స్పెషల్ క్యాంపున కు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు మాజీ పార్లమెంటు సభ్యులు అయినటువంటి సిరిగిరెడ్డి రామ మునిరెడ్డి హాజరై ఈ క్యాంపును పర్యవేక్షించడం జరిగినది. ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు తమ సలహాలు సూచనలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ చెప్పలి రాజారావు, సింగపూర్ టౌన్షిప్ ప్రెసిడెంట్ బండి రాఘవరెడ్డి, సెక్రటరీ మల్లికార్జున్రెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ ప్రభాకర్ రెడ్డి, ఈసీ మెంబర్ మల్లికార్జున్ రెడ్డి, తెలుగు అధ్యాపకులు చంద్రమౌళి, విద్యార్థులు పాల్గొని చెట్లు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు.

# సేవ్ ద గర్ల్ చైల్డ్‌పై వ్యాసరచన పోటీలు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** సేవ్ ద గర్ల్ చైల్డ్ అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఇంఛార్జి హెచ్ఎం చెరుకూరు శ్రీనివాసులు అన్నారు. శనివారం పాఠశాల నందు ఆ పోటిల్లో ప్రతిభ చూపి విజేతలుగా నిలిచిన విధ్యార్థులకు ప్రోత్సాహ మెమోంటో ప్రధానం చేశారు. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని పూజ ప్రథమ స్థానం, 9వ తరగతి విద్యార్థిని రోషిని ద్వితీయ స్థానం, 8వ తరగతి విద్యార్థిని పావని తృతీయ స్థానంలో నిలిచారన్నారు. అలాగే వక్తృత్వ పోటిల్లో మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థిని ఫౌజీయా మొదటి స్థానం, జడ్పీ బాలికల పాఠశాల జాహ్నవి ద్వితీయ స్థానం, గురుకుల పాఠశాల సమీరా తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. చిత్ర లేఖనం పోటిల్లో జడ్పీ బాలికల పాఠశాల నీరజ, నందీశ్వరి, పూజిత విద్యార్థినులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థినిలందరూ ఇలాంటి పోటీల్లో తమ ప్రతిభను మెరుగుపరచి, జిల్లా స్థాయిలో మొదటి స్థానం కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలుగా నిలిచిన విధ్యార్థినిలను ఆయన ప్రోత్సాహిస్తూ.. అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసమే: ఎస్.ఎఫ్.ఐ



ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 30:12:1970న కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం లో చిన్న విద్యార్థి సంఘంగా ఏర్పడి ఇవాళ అనేక రాష్ట్రాలలో దేశవ్యాప్తంగా అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడి 54వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా గొప్ప విషయమని జమ్మలమడుగు పట్టణ సిపిఎం పార్టీ నూతన కార్యదర్శి ఏసుదాసు ఎస్ఎఫ్ఐ – డివైఎఫ్ఐ బాధ్యుడు ఏ వినయ్ కుమార్ పట్టణం లోని ఎస్ఎఫ్ఐ స్తూపం వద్ద విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యా రంగ సమస్యల పైన పోరాడుతుందన్నారు. విద్యా రంగ సమస్యల పరిస్కారం కోసం అధ్యయనం–పోరాటం అనే నినాదంతో, స్వాతంత్ర్యం, ప్రజా స్వామ్యం, సోషలిజం లక్ష్యంగా 1970 డిసెంబర్ లో ఏర్పాటైన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) అప్పటి నుండి ఇప్పటివరకు పేద, మధ్యతరగతి విద్యార్థులకు అండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సంఘటితం చేస్తూ అనేక పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలను సొంతం చేసుకుందని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ విద్యారంగం బలోపేతం కోసం విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని వారు తెలిపారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానాన్ని తీసుకొచ్చి బలవంతంగా రాష్ట్రాలలో అమలు చేస్తుందన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న పేద విద్యార్థులంతా విద్యకు ధూరమవుతున్నారని వారు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విభజన హామీల అమలుకు ఏమాత్రం ప్రయత్నం చేయడం లేదన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం అనునిత్యం పోరాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యల గూర్చి మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రం లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రోజుకొక్క జీ.ఓ తీసుకొని వస్తు విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని ఎక్కడ అమలు చేయకున్న రాష్ట్రంలో మాత్రం శరవేగంగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే జీఓ నెంబర్ 117 తీసుకొని వచ్చి గ్రామీణ ప్రాంతాలలో వుండే ప్రాథమిక పాఠశాలలో 3,4,5 చదివే విద్యార్థులను ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తుందన్నారు. దీని ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యా వ్యవస్థ నిర్వీర్యమై గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులు అందరూ విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. జీఓ నెంబర్ 77 తో పీజీ చదివే విద్యార్థులకు పూర్తి స్థాయిలో రీయింబర్స్ మెంట్ ఆపేసి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుందన్నారు. పెండింగులో ఉన్న జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు పూర్తిస్థాయిలో విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుకుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కరించాలని ఇప్పటికే అనేక విధాలుగా ఆందోళనలు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా పోలీసులతోఅక్రమఅరెస్ట్ లు చేయించి ఉద్యమాలను అనచాలని చూసిందని వారు తెలిపారు.

# రెడ్డి కమ్యూనిటీ సొసైటీ క్యాలెండర్లను ఆవిష్కరించిన వైఎస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పులివెందుల పట్టణం బైపాస్ రోడ్ లోని వైయస్ మనోహర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయనచేతుల మీదుగా క్యాలెండర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ సి డి ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మంచూరు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి అన్నం పెట్టేవాడు రెడ్డి అని, సమాజంలోని అన్ని వర్గాలను ఆదుకునే రెడ్లఐక్యత అన్నివర్గాలకు ఎంతో ఉపయోగపడుతుందని, నేడు భారతదేశంలో రెండు తెలుగురాష్ట్రాలకు ఇద్దరు రెడ్లు ముఖ్యమంత్రులుగా ఉండడం అరుదైన, చిరస్మరణీయమైన విషయమని , తమ సంస్థ పేద, అనాథ, అనారోగ్య సమస్యల్లో ఉన్నవారికి, పేద రెడ్డి విద్యార్థుల సంక్షేమం కోసమే కాకుండా , ఇతర కులాల్లో ఉన్న పేదవారికి కూడా సాయం చేసేందుకు, ఇతర సోదర కులసంఘాలతో కలిసి పని చేస్తామని,అదేవిధంగాతొలిస్వాతంత్ర్యసమరయోధుడుఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం పులివెందుల పట్టణంలో ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధర రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, నూర్ భాషా కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఓతురు రసూల్ , మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఆర్ సి డి ఎస్ నాయకులు చప్పిడి కృష్ణారెడ్డి, ప్రదీప్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, రవీంద్రారెడ్డి, ఆర్టీసి సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పవన్‌రెడ్డి,శేషారెడ్డి,చంద్రమోహన్‌రెడ్డి,ఇరికిరెడ్డివీరారెడ్డి, జయరామ కృష్ణారెడ్డి, గంగిరెడ్డి, రమణారెడ్డి, జయరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం సిబ్బందిపై అదనపు భారం మోపడం సరికాదు

– ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజు ఆగ్రహం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎవరు సమ్మెలోకి వెళ్లినా ఆ విధులను సచివాలయం సిబ్బందికి బదలాయించడందారుణమని గ్రామ, వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగ రాజు ఆరోపించారు.ఈ సందర్భంగా శని వారం ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలోపారిశుధ్య కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో ఆ విధులను రోజువారి కూలీలతో సచివాలయం సిబ్బంది చేయించాలనీ కమిషనర్ సర్కులర్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.పారిశుధ్య పనులను సచివాలయంలో ఉండే అన్ని డిపార్ట్మెంట్ వాళ్ళు ఉదయం 5.30 గం టలకే విధులకు వెళ్లాలని కమి షనర్ ఆదేశించడం దారుణ మన్నారు.ఇలా అందరు చేయాలనడం సచివాలయం సిబ్బందిని చులకనగా చూడడం లాంటిదేనన్నారు.గతంలో కూడాసులబ్ సంస్థల వారి టాయిలెట్ల దగ్గర చార్జీలు వసూళ్లు చేయించడం, అంగన్వాడీలు సమ్మెలో ఉంటే ఆ విధులను సచివాలయం సిబ్బంది దగ్గర చేయించడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వ ఉన్నతధికారులు సచివాలయం సిబ్బందిని చులకనగా చూడ డం బాధాకర మన్నారు. సచివాలయం సిబ్బందికి చాలీచాలని వేతనాలు ఇస్తూ,అదనపు పనులు చేయించ డం బాధాకరమన్నారు. సచివాలయం ఉద్యోగులకు3 నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇంతవరకు ఇవ్వకపోవడం,వరుస ఇంక్రిమెంట్స్ కొంత మంది ఇవ్వకపోవడం దారుణ మన్నారు. ప్రభుత్వం స్పందించి పైన సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కోరారు.లేని యెడల సచివాలయం సిబ్బంది అందరం కలసి ఆందోళనలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# వైభవంగా బండెన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు...



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి. కొత్తకోట మండలం బీరంగి పంచా యతీలోని గూగుటి కోనలో వెలసివున్న బండెన్న స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ఆలయ ధర్మకర్త, పీఠాధిపతి శ్రీ పగడాల లక్ష్మీపతి స్వామిప్రత్యేక పూజలు నిర్వహించారు. బండెన్న స్వామి ఆలయం ఆవరణంలో ఆలయ ధర్మకర్త, పీఠాధిపతి, లక్ష్మీపతి స్వామి ఆధ్వర్యంలో 221 దేవతల విగ్రహాలను ప్రతిష్టించారు. వీటితో పాటు ఆలయ ఆవరణంలో 51 అడుగు ఎత్తైన శివుని విగ్రహం, శివుని స్ఫటిక శివలింగం ఆకర్షణగా నిలుస్తున్నాయి. స్థానికులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సోమవారం నూతనసంవత్సర శుభాకాంక్షలతో ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి తెలిపారు. ఈ సందర్భంగా భక్తులుఅధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

# అంగన్వాడీలు నోట్లో గడ్డి పెట్టుకుని నిరసనగా సమ్మె



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో యధావిధిగా 19వ రోజు అంగన్వాడీలు గడ్డి నోట్లో పెట్టుకుని నిరసన సమ్మె కార్యక్రమాన్ని చేయడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు బొజ్జా చిన్నయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 19 రోజులుగా సమ్మె చేస్తూ ఉన్నను ఇంతవరకు సమస్యలు పట్టించుకోకుండా బటన్ నొక్కు కార్యక్రమంలో ముందుకు సాగుతున్నాడే తప్పా.. జీతం పెంచేఆలోచనలు లేకుండా ఉన్నాదని అంగన్వాడీలు గడ్డి నోట్లో పెట్టుకుని నిరసన కార్యక్రమం చేయడం జరిగింద న్నారు . జీతాలుపెంచండిమా సమస్యలుతీర్చండిఅనిఅంగ న్వాడీలు మంత్రుల, ఎమ్మెల్యేల ఇండ్లకు వినతి పత్రాలు ఇచ్చేందుకు వెళితే ఇళ్లకు తాళాలు వేసి వెళ్ళిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మూడు నెలల లోపల ఎన్నికలలో అంగన్వాడీల ఓట్లు కీలకమని వారు అన్నారు .వెంటనే అంగన్వాడి టీచర్లు హెల్పర్లు మినీ అంగన్వాడీ సమస్యలు తీర్చాలని కనీస వేతనం 26,000 కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఒకటో తేదీ లోపల జీతాలు ఇవ్వాలని ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్ విజయమ్మ సుధా, స్వాతి, నారాయణమ్మ జోస్ఫిన్,పోరుమామిళ్ల అంగన్వాడి సెక్టార్ లీడర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని వివిధ ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట పరిధిలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా శిశు సంక్షేమ సాధికారత అధికారిణిడి శశికళ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో అంగన్వాడి కార్యకర్తలు –20, సహాయకురాలు –45 మరియు మినీ అంగన్వాడి కార్యకర్తలు –11 నియామకాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులకు రెవిన్యూ డివిజన్ల వారిగా దిగువ తెలిపిన తేదీలల్లో మరియు సమయాల్లో మౌఖిక పరీక్ష నిర్వహించబడునని తెలిపారు.

1. రెవిన్యూ డివిజన్ : రాయచోటి మౌఖిక పరీక్ష నిర్వహించు తేదీ: 4.1.24,మౌఖిక పరీక్ష నిర్వహించు సమయం :ఉదయం 10.30 గంటల నుండిపరీక్ష నిర్వహించు ప్రదేశము : రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయ ప్రాంగణం, రాయచోటి

2. రెవిన్యూ డివిజన్ : రాజంపేట మౌఖిక పరీక్ష నిర్వహించు తేదీ 4.1.24 మౌఖిక పరీక్ష నిర్వహించు సమయం ఉదయం10.30 గంటల నుండి పరీక్ష నిర్వహించు ప్రదేశము : సబ్ కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణం, రాజంపేట

3. రెవిన్యూ డివిజన్ : మదనపల్లి మౌఖిక పరీక్షనిర్వహించు తేదీ: 5.1.24మౌఖిక పరీక్ష నిర్వహించు సమయం : ఉదయం 10.30 గంటల నుండి పరీక్ష నిర్వహించు ప్రదేశము : సబ్ కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణం, మదనపల్లిఅర్హత కలిగిన అభ్యర్థులు వారి యొక్క రెవిన్యూ డివిజన్ కు కేటాయించిన తేదీలలో సూచించిన సమయము, కేటాయించిన ప్రదేశమునకు మౌఖిక పరీక్ష కొరకు వారి యొక్క అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని హాజరుకావలసినదిగా కోరడమైనది. ఒరిజినల్ సర్టిఫికెట్స్ లేని అభ్యర్థులను మౌఖిక పరీక్షకు అనుమతించబడదని ఆమె ఓ ప్రకటనలో తెలియజేశారు.

## సంఘ సేవకుడు సయ్యద్ సలావుద్దీన్ చేతుల మీదుగా ఖూన్ కా రిష్టా రక్తదాన అవగాహన 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ






**కడప మేజర్ న్యూస్:** కడప నగరంలోని హాజ్రత్ అయేషా కళాశాల ప్రాంగణంలో ఖూన్ కా రిష్టా వారు నిర్వహించిన రక్తదాన అవగాహనా మరియు ఖూన్ కా రిష్టా 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కడప నాయకులు సయ్యద్ సలావుద్దీన్.ఈ కార్యక్రమంలో వారు స్టూడెంట్స్ ను ఉద్దేశించి మాట్లాడుతు సమాజంలో చాల మంది రోగులకు రక్తం లేక చనిపోవడం జరుగుతున్నది.ఈ పరిస్థితిని అడ్డుకోవాలంటే మనమందరం ముందుకు వచ్చి రక్తదానం చేయవల్సిన అవసరం ఉన్నది,మన కడప జిల్లాలో కే.కే.ఆర్ ఛైర్మెన్ తారిఖ్ అలీ రక్తదాన శిబిరాలు,అత్యవసర సమయాల్లో రక్తదాతలను సమకూర్చడంలో చాలా అద్భుతంగా పని చేస్తున్నారు, వీరికి మన వంతు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. అనంతరం కే.కే.ఆర్ నూతన క్యాలండర్ ను ఆవిష్కరిం చారు. అనంతరం ఖూన్ కా రిష్ట ట్రస్ట్ ఛైర్మెన్ యం.తారిఖ్ అలీ విద్యార్థినులకు రక్తదాన అవగాహన కల్పించారు,అలాగే రక్తదానం చేసే ప్రతి యువతి యువకునికికృతజ్ఞతలుతెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్నజి ముద్దిన్, డాక్టర్హిదాయతుల్లా,అయేషాకళాశాలకరస్పాండెంట్ సుల్తాన్, కౌశాది కరియాసిన్,ఇంతియాజ్,రెహ్మాన్,సత్తార్,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నేడు అట్లూరు లో ఉచిత వైద్య శిబిరం

**అట్లూరు, మేజర్న్యూస్:** అట్లూరు మండలంలోని సోమేశ్వరపురం గ్రామం లో నేడు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ ఆధ్వర్యంలో గుండె ,ఊపిరితిత్తులుఎముకలు,కీళ్లు,చిన్నపిల్లలు,కంటి,దంతసమస్యల పట్ల అనుభవం ఉన్నవైద్యులుపాల్గొనివ్యాధులనుపరిశీలించిఉచితమందులు అందిస్తామన్నారు కావున మండలంలోని ప్రజలందరు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ తెలిపారు

## అంగన్వాడి దీక్షకు మద్దతు పలికిన గొర్రె శ్రీనివాసులు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** తమ సమస్యలు పరిష్కరించాలంటూ గత 19 రోజులుగా ప్రొద్దుటూరు తహసిల్దార్ కార్యాలయంలో నిరసన దీక్ష చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులను బిజెపి నేత గొర్రె శ్రీనివాసులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయమైన అంగన్వాడీల డిమాండ్లను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని తెలిపారు. ప్రభుత్వం మిమ్మల్ని ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తే న్యాయపరంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. డిమాండ్లు తీరేంతవరకు ధైర్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతనంచట్టంప్రకారంమీడిమాండ్లు సరైనవేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. సుబ్రహ్మణ్యం, కంబగిరి, సంజీవ్ కుమార్, రమణ, గంగాధర్ వద్ది సుబ్బయ్య ఉలసాల రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయండి

**మదనపల్లె,మేజర్న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టిడిపి,జనసేన అభ్యర్థులను గెలిపించాలని నారా చంద్రబాబు నాయుడు జనసేన,టీడీపీ నాయకులకు సూచించారు.కుప్పం ఎం.ఎం.కళ్యాణ మండపంలో జనసేన - తెలుగుదేశం పార్టీల సంయుక్త సమావేశంలో మదనపల్లె జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత ను చంద్రబాబు నాయుడు అభినందించారు.జనసేన పార్టీ మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు



ఆద్వర్యంలో జనసేన పార్టీ నాయకులు,జనసైనికులు కుప్పం తరలివెళ్ళి చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరి ప్రసాద్,దారం అనితలు జనసేన పార్టీ బలోపేతానికి మదనపల్లెలో పనిచేస్తున్న విషయం చంద్రబాబు నాయుడుకి వివరించారు.50% ఓటింగ్ ఉన్న మహిళలు జనసేన - టిడిపికి అత్యంత శక్తి, అత్యంత బలమన్నారు.అలాగే ప్రతి కార్యక్రమం లోనూ ముందుండే మీలాంటి మహిళలు పార్టీకి పట్టుకొమ్మలని దారం అనిత ను చంద్రబాబు నాయుడు అభినందించారు.జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని సూచించారు.

## సుగవాసి ప్రసాద్ను మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి కార్యకర్తలు

**రాయచోటి, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుని శనివారం మర్యాద పూర్వకంగా గాలివీడు మండలం ప్యారంపల్లి టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కలిసారు.ఈ సందర్భంగా గాలివీడు మండల రాజకీయాలు గురించి చర్చించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఏ విధంగా తెలుగుదేశంపార్టీని గెలిపించుకోవాలో అన్న విషయం మీద మాట్లాడుకున్నారు.




## ముందస్తు కొత్త సంవత్సరం వేడుకలు..




**వల్లూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలో వల్లూరులోని శ్రీ యాదల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం ముందస్తు కొత్త సంవత్సరం వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ చేశారు, ఈ సందర్భంగా కస్పాండెంట్ ఆంజనేయులు (అంజి ) శుభాకాంక్షలు తెలిపారు, పాఠశాల విద్యార్థులతో కలిసి ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు, ఈ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసిముందస్తుగాఈవేడుకలను జరుపుకోవడం ఆనవాయితీగా ఉంటుందన్నారు,,

## విశాల హృదయంతో అంగన్వాడీ సిబ్బందికి బోజనాలు ఏర్పాటు చేసిన పంతగాని

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గత19 రోజులుగా అంగన్వాడీ సిబ్బంది సమ్మె చేస్తున్న విషయం విధితమే.ఈ అంగన్వాడీ సమ్మె కు ముందే మద్దతు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, శనివారం పుల్లంపేట, ఓబులవారిపల్లె , రైల్వే కోడూరు అయిన మూడు మండలాలకు సంబంధించిన అంగన్వాడీ సిబ్బందికి మంచి సహృదయంతో దాదాపు 450 మందికి పైగా



మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేసి, వారితో కలిసి బోజనము చేసారు.అదే విధంగా పంతగాని నరసింహప్రసాద్మాట్లాడుతూ ఎల్లప్పుడూ అంగన్వాడీ సిబ్బందికి, మహిళలుకు, పార్టీకి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం యువ నాయకులు బొక్కసం సునీల్, సూర్య ప్రకాష్ నాయుడు,దళిత నాయకులు కూని చంద్రయ్య, బీసీ నాయకులు, అమర్ కస్తూరి దినేష్ నాయుడు హరి తది తరులు పాల్గొన్నారు

## 5వ రోజు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన మున్సిపల్ కార్మికులు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె 5వరోజు శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా వారు నల్ల చొక్కాలు, నల్ల చీరలు, నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలిపారు. మున్సిపల్ కార్మికుల అందరు కూడా విధులు బహిష్కరించి పొద్దుటూరు మున్సిపల్ ఆఫీస్ వద్ద సమ్మె చేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి, సాల్మన్ మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆప్కాస్రద్దుచేసి, సంక్షేమపథకాలు వర్తింప చేయాలని,నేటి ధరలకు అనుకూలంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని, ప్రతినెల 5000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని, జీవో నెంబర్ సెవెన్ప్రకారంక్యాబ్ డ్రైవర్లకు 18500జీతం ఇవ్వాలని, ఆరు నెలల పెం డింగ్ వేతనాలు ఇవ్వాలని కరోనాల తీసు కున్న కార్మికులకు ఆప్కాసులో కలపాలని, వారికి వేతనాలు పెంచాలని, చనిపోయిన కార్మికుల స్థానంలో తొందరగాఉద్యోగాలుఇవ్వాలని కోరారు. ఈ ధర్నాలో యూనియన్పట్టణఅధ్యక్షులుచంటి, పట్టణ కోశాధికారి రాఘవేంద్ర, ప్రమీలమ్మ, గురమ్మ, రమాదేవి, నీతమ్మ, శాంతి, మరియమ్మ, నరసమ్మ, అన్నపూర్ణ, మోహన్, ఓబయ్య, సురేష్, జాకోబు, సుధాకర్, లంకా రవి, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదానం కొనసాగుతుంది : చల్లా రాజగోపాల్ యాదవ్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ప్రొద్దుటూరు పట్టణంలో పేదల ఆకలి తీర్చే బీసీ నాయకులు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ వద్ద దాదాపు 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన శక్తికొలది ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే అవకాశం తనకు అందించిన ఆ భగవంతునికి ధన్యవాదాలు తెలిపారు. ఎంతో కాలంగా కొనసాగే ఈ అన్నదాన కార్యక్రమం యాదా విధిగా కొనసాగుతుందన్నారు. పట్టణ వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తమ పనులపై వచ్చే సామాన్య ప్రజలకు ఈ అన్నదానం అందుతోంది. ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరుపుతున్నామని ఆయన వివరించారు. ఎందరికో ఆకలి తీర్చే ఈ కార్యక్రమానికి ఎలాంటి ఆటంకం లేదని ఆయన పేర్కొన్నారు. మేము చేస్తున్న ఈ కార్యక్రమం అయా ప్రాంతాల్లో ప్రజల మననలు పొందుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, బీసీసంక్షేమసంఘంపట్టణ సెక్రటరీ రామచంద్రరాజు, నాయి బ్రాహ్మణ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సీతంపల్లి రమణ, బంగి శివ, టైలర్ ప్రసాద్, ఈశ్వర్ రెడ్డి, ఏసునాథ్ రెడ్డి, హరీష్, రామయ్య యాదవ్, గంగాధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.